PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 230 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 16 ఆగస్టు 2024

**బీఆర్ఎస్‌లోకి తిరిగి వచ్చేందుకు కొందరు నేతలు సిద్ధం.! కేటీఆర్**



2లో

**యువత సన్మార్గంలో నడవాలి**




2లో

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

- హరీష్ రావు...రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి
- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ



**ఖమ్మం,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు హరీశ్‌రావు చెప్పాలఅని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ. 2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ. 2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు వివరాలు 2లో

# మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు



- హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత తీరుస్తాం పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్లు పెంచాం
- ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని మోదీ వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హా ఇచ్చారు.ఎర్రకోట దుగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఇచ్చిన ఆయన ఈ ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య తీర్చాలని ప్రభుత్వం ముందుకి ఎన్నో డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ చేసిన ప్రకటన కీలకంగా మారింది. అడ్మిషన్‌ల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి సీట్ రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఈ ప్రకటన చేశారు మోదీ. ఇకపై ఈ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అన్నారు. గత పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్లు పెంచామని స్పష్టం చేశారు. అయినా..ఏటా కనీసం 25 వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి అక్కడ మెడిసిన్ చదువుతున్నారని అన్నారు. ఈ సమస్య లేకుండా వచ్చే ఐదేళ్లలో మెడికల్ సీట్‌లు పెంచాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 88శాతం మేర మెడికల్ కాలేజ్‌ల సంఖ్య పెరిగినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2014లో 387గా ఉన్న కాలేజీల సంఖ్య ఇప్పుడు 731కి పెరిగిందని స్పష్టం చేసింది.హాస్పిటల్స్ సంఖ్యనీ పెంచనున్నట్టు ఇప్పటికే మోదీ సర్కార్ ప్రకటించింది. అందుకోసం బ్జడెట్‌లో రూ. 90 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో మెడికల్ సీట్‌ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అడ్మిషన్‌ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న వాదనలు వినిపించాయి. ఇదంతా సీట్ల వివరాలు 2లో

# కాంగ్రెస్ రుణమాఫీ పచ్చి అబద్ధం..!



**హైదరాబాద్,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** మేము మొదటి దఫాలో లక్ష రూపాయల రుణమాఫీ 35లక్షల మంది రైతులకు చేస్తేనే దాదాపు 17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా, 17,869 కోట్లు మాత్రమే అవుతాయా..ఈ ఒక్కవిషయంతోనే కాంగ్రెస్ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోతున్నది అని హరీష్ రావ్ అన్నారు. మీరు దగా చేశారనన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి..? ఏటిలో దుంకి ఎవరు చావాలి..? నోటికి వచ్చినట్లు దిగజారుడు భాషలో BRSను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్ధాలు నిజాలైపోవు అని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నువ్వు రైతు ద్రోహానికి మాత్రమే కాదు, దైవ ద్రోహానికి పాల్పడ్డావు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పి నువ్వు చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కానీ నీకు ఆ సంస్కారం లేదు. నీలో ఉన్నది వికారమే తప్ప, సంస్కారం కాదు. ముఖ్యమంత్రి స్థాయిలో నువ్వు మాట తప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారో, నువ్వు చేసిన పాపఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందో అని నేను ఆందోళనకు గురవుతున్నాను. ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పుండో ఆ దేవుళ్లందరి దగ్గరికి త్వరలో నేనే స్వయంగా పోతా. రేవంత్ రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ఆ దేవుళ్లను ప్రార్థించి వస్తాను అని హరీష్ రావ్ అన్నారు.

# స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా...



**హైదరాబాద్,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ప్రముఖ విద్యా వేత్త శ్రీనివాస సి.రాజు ఈ యూనివర్సిటీకి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా, కో-ఛైర్మన్ హెూదాలో నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.



## గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**గుడివాడ,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా జిల్లా గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు తోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. "దివంగత ఎన్టీఆర్ అడుగుజాడల్లో తమ ప్రభుత్వం పయనిస్తోంది.మాది పేదల ప్రభుత్వం. ఆర్థిక కష్టాలున్నప్పటికీ సామాజిక పింఛన్లు పెంచి అందిస్తున్నాం. పేదల ఆకలి తీర్చేందుకు నేటి నుంచి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు భాగస్వాములు కావాలి. పుట్టినరోజు, పెళ్లి రోజు, శుభకార్యాల రోజున విరాళాలు ఇస్తే మీ పేరున భోజనం పెడతాం' అని తెలిపారు. అనంతరం పేదలతో కలిసి చంద్రబాబు దంపతులు భోజనం చేశారు.

## ఆకట్టుకుంటున్న పవన్, ఆద్య సెల్ఫీ ఫోటో..

**అమరావతి,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):**తన కూతురు ఆద్యతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న సెల్ఫీ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం హెూదాలో తొలిసారి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ వేడుకలో పవన్ కూతురు ఆద్య కూడా పాల్గొంది. ఈ సందర్భంగా స్టేజీపై కూతురుతో పవన్ సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఫోటోను రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "తన తండ్రి, ఏపీ డిప్యూటీ సీఎం సేవలను అర్థం చేసుకున్న ఆద్య ఆయన్ను ప్రశంసించింది. 'నాన్నతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటానని' ఆద్య అడగ్గానే సంతోషించా" అని పేర్కొంది. కాగా.. కూతురుతో పవన్ తీసుకున్న సెల్ఫీ ఫోటో అభిమానులు ఆకట్టుకుంటోంది.



# స్వాతంత్ర వేడుకల్లో కనిపించని కేసీఆర్



**హైదరాబాద్,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ సీఎం, కేసీఆర్ స్వాతంత్ర దినోత్సవంలో ఎక్కడా పాల్గొన్నట్లు కనిపించలేదు. రాష్ట్రంలో జరిగే పండుగలకు, వేడుకలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపే కేసీఆర్ ఈ సారి వేడుకలకు దూరంగా ఉన్నారు. దీనికి కారణం ఏమైఉంటుందా అని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గామారింది. కాగా మెదక్ స్వాతంత్ర వేడుకలఆహ్వాన పత్రికలో కేసీఆర్ పేరు చివరిలో వేశారు.దీనిపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిగా వికలాంగుల సంక్షేమానికి కృషి..

## - వికలాంగుల సంక్షేమ, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**పరకాల, ఆగస్టు 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి వాళ్ళ స్ఫూర్తితో వికలాంగులు, వృద్ధుల సంక్షేమానికి కృషి చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వికలాంగుల రాష్ట్ర కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్రంలోనున్న వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ లకి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులందరి స్ఫూర్తితో ప్రజలందరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. మన జాతి పిత మహాత్మా గాంధీ నేర్పిన అహింస, సత్యం, ధర్మ మార్గంలో అందరం నడుద్దామని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేపట్టిన 8 నెలల్లో 81 వేల 564 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంతి ప్రపంచంతో పోటీ పడటం తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వము తో పోలిస్తే 100 రెట్ల ఎక్కువ బడ్జెట్ వికలాంగులకు కేటాయించారాని, మొదటి ఉద్యోగం వికలాంగ సోదరి రజినీకి ఇచ్చి వికలాంగుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారని తెలియజేశారు. కోర్టు ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ కల్పించి వికలాంగులకు మనో ధైర్యం కల్పించారని అన్నారు. ఉన్నత విద్యలో వికలాంగులకు ఐదు శాతంకి తగ్గకుండా రిజర్వేషన్లుకు ముందడుగు వేశామని అన్నారు. వంద రోజుల్లోనే వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్గా నన్ను నియమించి వికలాంగుల సంక్షేమ



అభివృద్ధికి అడుగులు వేశారని, త్వరలోనే వికలాంగుల సంక్షేమం, సహాకారంలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి దేశంలోనే అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలుపుతానని అన్నారు. త్వరలోనే మేనిపెస్టో లో వికలాంగుల కి ఉన్న అన్ని అంశాలు అమలు చేస్తామని అన్నారు. సంస్థ డైరెక్టర్ శైలజ, జనరల్ మేనేజర్ ప్రభంజన్ రావ్, సంస్థ ఉద్యోగులు, వికలాంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడవాలి




**మహబూబాబాద్, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ వారిని అభినందించిన మంత్రి వర్యులు సీతక్క రాష్ట్రం లో పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందియువత అన్ని రంగాల్లో రాణించాలిపోలీస్ శాఖ ఆధ్వర్యములో కొత్తగూడ మండల కేంద్రములో నిర్వహించిన క్రీడల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వర్యులు సీతక్కమహబూబాబాద్ జిల్లా ఎస్పీ కేకన్ కి మరియు పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

## ఎమ్మెల్యే క్యాంప్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీతక్క...



**ములుగు, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారము ములుగు ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు



**రామడుగు,ఆగస్టు 15(పీసీడబ్ల్యు న్యూస్):** రామడుగులోని గ్రామాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీ అంబేద్కర్ సంఘం ఆధర్వంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్సై మాజీ ఎంపిటీసీలు సర్పంచులు పార్టీల అధ్యక్షులు యువజన సంఘ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**రామడుగు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో వెదిరగ్రామంలో అల్ఫోర్స్ పాఠశాలలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి నరేందర్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఎగరవేశారు. వారు మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల పోరాటాల వల్ల మనకు స్వతంత్రం లభించిందని పేర్కొన్నారు వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చేసినటువంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఉత్త ఉద్యోగి ప్రశంస పత్రం అందించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా, ఆగస్టు 15 (పిసీడబ్ల్యూ న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను ఉత్తమ ఉద్యోగస్తులుగా గుర్తించి ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా మంత్రి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మరియు అదనపు కలెక్టర్ పి శ్రీజ మరియు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి జిల్లా ఎస్పీ శబరీష్ మరియు తదితర ఉన్నతాధికారుల చేతుల మీదుగా గోవిందరావుపేట మండలం కేంద్రంలోని చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది దామల సాంబయ్య కు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ అన్ రెడ్డి సమ్మయ్య కు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది.

## మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్య తక్కువగా ఉండడం వల్ల జరిగిందని వాదించిన వాళ్లూ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసుని సీబీఐ విచారిస్తోంది. ఇకపై ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే%గా%సీట్‌ల సంఖ్య పెంచడం సంగతి సరే మరి అక్కడ భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు కొందరు నెటిజన్లు. కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ అత్యంత దారుణంగా అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజకీయంగానూ పెద్ద దుమారమే రేపింది. ముఖ్యంగా ఆమెపై అత్యాచారం జరిగిన తీరు అందరికీ తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. అంత పాశవికంగా ప్రవర్తించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవా లంటూ దేశవ్యాప్తంగా డాక్టర్‌లు నినదిస్తున్నారు.మహిళా భద్రత సంగతేంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మోదీ చేసిన ప్రకటనతో 'మెడికల్ సీట్‌లు పెంచడం కాదు. కాలేజీల్లో భద్రత పెంచండి' అని సోషల్ డియాలో కొందరు పోస్ట్‌లు పెడుతున్నారు. 'సీట్‌లు పెంచి ఏం లాభం..? ఇలాంటి దారుణాలు జరగాలనేనా' అని ఘాటుగా స్పందిస్తున్నారు. 'వైద్య విద్యను అంత ఖరీదు చేసేసి సీట్‌లు పెంచితే ఎవరికి ఉపయోగం' అని ఇంకొందరు వాదిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి పేరుతో భారీగా దోపిడీ

**యాదాద్రి,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఒక అధికారి దేవుడికే శఠగోపం పెట్టారు. దేవుడి పేరుతో ఆ అధికారి భారీగా దోచుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తడంతో త్వరలోనే దీనిపై దేవాదాయ శాఖ విచారణ చేపట్టాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండానే ఆ దేవుడి బ్రహ్మోత్సవాల పేరుతో ఆ అధికారి నిధులు స్వాహా చేసినట్టుగా తెలిసింది. దీంతోపాటు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహాస్వామి బ్రహ్మోత్సవాల పేరిట మూడు విదేశీ యాత్రలకు వెళ్లిన ఆ అధికారి ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకపోవడంతో పాటు హుండీకి సీల్ లేకుండానే తీసుకెళ్లడం విశేషం. మామలుగా విదేశాల్లో అక్కడి తెలుగు ప్రజల కోసం బ్రహ్మోత్సవాలను నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవడంతో పాటు అక్కడి ఎన్ఆర్ఐలు ఇచ్చే విరాళాల విషయంలో కచ్చితంగా ప్రభుత్వానికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది.అయితే ఆ అధికారి దేవుడి పేరు చెప్పి మూడు దేశాలకు వెళ్లడంతో పాటు నిబంధనలు పాటించకుండా ఈ ఉత్సవాలను నిర్వహించడం విశేషం. ఇలా ఇష్టానుసారంగా ఆ అధికారి చేసిన నిర్వాకం వల్ల విరాళాల విషయంతో పాటు హుండీలో ఆయా దేశాలకు చెందిన ఎన్ఆర్ఐలు వేసిన కానుకల్లోనూ భారీగా తేడా వచ్చినట్టుగా దేవాదాయ శాఖకు ఫిర్యాదులు అందాయి. దీంతోపాటు ఆ అధికారి విదేశాలకు వెళ్లినప్పుడు ఆ శాఖ కమిషనర్ సైతం ఇవన్నీ విషయాలను పట్టించుకోకుండా వారికి సెలవును మంజూరు చేసినట్టుగా తెలిసింది. ఆ అధికారితో కొందరు సిబ్బందికి సైతం లీవును ఆ శాఖ కమిషనర్ మంజూరు చేయడం వెనుక అసలు మతలబు ఏమిటన్న విషయమై ప్రస్తుతం దేవాదాయ శాఖ విచారణ జరుపుతున్నట్టుగా తెలిసింది.**నిబంధనను అతిక్రమిస్తే సిసిఎల్ఏ రూల్స్ కింద చర్యలు...** ప్రభుత్వ ఉద్యోగి మనం దేశం దాటి పోవాలనుకుంటే కచ్చితంగా ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్న తరువాతే వెళ్లాల్సి ఉంటుంది. ఈ నిబంధనను అతిక్రమిస్తే సిసిఎల్ఏ రూల్స్ కింద దానిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది. ఇవన్నీ తెలిసినా ఆ అధికారి మాత్రం తన ఇష్టానుసారంగా దేవుడి పేరు చెప్పి విరాళాలను సేకరించడం, హుండీ విషయంలో లెక్కలు చెప్పకపోవడం తదితర విషయాలపై దేవాదాయ శాఖ ప్రస్తుతం ఆరా తీస్తున్నట్టుగా తెలిసింది. అయితే ఈ అధికారి తన సిబ్బందితో కలిసి విదేశాలకు వెళ్లినప్పుడు ఎవరైతే వీరిని విదేశాలకు తీసుకెళ్లారో వారికి తెలియకుండా వేర్వేరు చోట్లకు ఆ అధికారి, తన సిబ్బందితో కలిసి వెళ్లినట్టుగా సమాచారం. ఇలా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లే ప్రస్తుతం చాలామంది ఆ అధికారిపై ఫిర్యాదు చేశారని తెలిసింది.దీంతోపాటు ఆ అధికారి యాదాద్రి అధికారిగా పనిచేసిన సమయంలోనూ అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ సమయంలోనూ భక్తుల దర్శనానికి సంబంధించి ఇచ్చే టోకెన్‌ల విషయంలోనూ డూప్లికేట్‌వి జారీ చేయడం, లడ్డూల తయారీలోనూ నకిలీ రశీదులను ఇవ్వడం లాంటివి చేసినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇలాంటి విషయాలపై కూడా దేవాదాయ శాఖ ప్రస్తుతం విచారణ చేపట్టాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. ఆ అధికారి హయాంలో పలు యంత్రాల కొనుగోళ్లతో పాటు టెండర్‌ల కేటాయింపుల్లోనూ జరిగిన అవినీతిపై కూడా విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. ఇలా ఇష్టానుసారంగా ఆ అధికారి చేసిన అవినీతిపై ప్రభుత్వానికి ప్రస్తుతం ఫిర్యాదులు అందాయని, దీంతో దేవాదాయ శాఖ విచారణ చేపట్టాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ అవినీతిలో భాగస్వామ్యం ఉన్న అధికారులపై వేటు పడే అవకాశం ఉన్నట్టుగా సమాచారం.

## ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు.. ఆ వెంటనే రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూలై 18న రుణమాఫీ ప్రారంభం కాగా మొదటి విడతలో 11లక్షల 34 వేల 412 మంది రైతుల ఖతాల్లో 6 వేల కోట్లు రుణమాఫీ చేశారు. రెండో విడతలో 6లక్షల40 వేల 823 మంది రైతుల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ అయ్యాయి. మొత్తం రెండు విడతల్లో కలిసి 17లక్షల 75 వేల235 మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు విడతల్లో కలిసి మొత్తం 12 వేల 224 కోట్లు జమ చేశారు. ఇవాళ మూడో విడత లక్షన్నర నుంచి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశారు. మూడు విడుతల్లో కలిసి 31 వేల కోట్లు రుణమాఫీ చేసింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ఇచ్చినమాట నిలబెట్టు కున్నామని అన్నారు. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా. ఖమ్మం జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకే ఈ ప్రాంతానికి వచ్చా. 2026 పంద్రాగస్టు లోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఖమ్మం జిల్లాలోని 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పేరిట కేసీఆర్ మోసం చేశారు. మేం నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం. ఆరు గ్యారంటీల అమలుకు నిరంతరం కష్టపడుతున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సాధ్యం కాదన్న 2లక్షల రుణమాఫీ చేసిచూపించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు చరిత్రలో లిఖించదగిన రోజు అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఛాలెంజ్ చేసి ఆగస్టు 15నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పాం... చేసి చూపించామన్నారు. గత సర్కార్ నాలుగు దఫాలుగా ఇచ్చిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పదేళ్లలో బీఆర్ ఎస్ సర్కార్ లక్ష రుణమాఫీ కూడా చేయలేదన్నారు. పదేళ్లలో వేలకోట్లు ఖర్చు చేసి సీతారామ ప్రాజెక్టు కట్టారు.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. రూ. 30వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను రూ లక్షా 30వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కమిషన్లకోసమే ఇందిర, రాజీవ్ ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని భట్టి చెప్పారు.

## బీఆర్ఎస్‌లోకి తిరిగి వచ్చేందుకు కొందరు నేతలు సిద్ధం.! కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కీలక పరిణామం చోటుచేసుకుంది. స్టేషన్ ఘనపూర్ జెడ్పీటీసీ మార్పాక రవి మరియు మాజీ ఎంపీపీ ఒకరు కాంగ్రెస్ నుంచి బీఆరెస్ లోకి చేరారు.వారిని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత స్టేషన్ ఘనపూర్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. అయితే ఇటీవలే మాజీ జెడ్పీటీసీ మార్పాక రవి, కడియం శ్రీహరి తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఇప్పుడు తిరిగి గులాబీ పార్టీలో చేరిపోయారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. తన నియోజక వర్గంలో పార్టీ శ్రేణులకు మరియు కార్యకర్తలకు మధ్య కొన్ని సమస్యలు ఉన్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని తాటికొండ రాజయ్య కేటీఆర్ తో చెప్పారు. అయితే వాటన్నింటిని సరిదిద్దాల్సిన బాధ్యత తనపైనే ఉందని కేటీఆర్ చెప్పారని ఈ సందర్భంలో వివరించారు.తమ పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలందరూ.. మళ్ళీ తిరిగి బీఆరెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



# పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం పెన్షనర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఇ.నరసింహా రెడ్డి అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో రెండు జిల్లాల జిల్లా కమిటీ సభ్యులు, 150 మంది పెన్షనర్లు పాల్గొనడం జరిగింది. తొలుత హనుమకొండ జిల్లా అధ్యక్షులు నరసింహా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆహుతులను వేదిక పైకి ఆహ్వానిం చారు. జి.వీరా స్వామి (రాష్ట్ర సహ అధ్యక్షులు), ఘంటా రామా రెడ్డి (ముఖ్య సలహాదారు), టి.రత్నా కర్ ( రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు), వెలిశోజు రామ మనోహర్ (రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు) లతో పాటు సుకుమార్ రెడ్డి, ఖాజా మొయినుద్దీన్, యన్. సదానందం, ఆగయ్య ,సమ్మా రెడ్డి, ప్రకాష్‌లు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను , పెన్షనర్ల సమస్యల ను ప్రస్తావిస్తూ మాట్లాడుతూ.. దేశపౌరులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఉండాలని ఆనాడు మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభయ్ పటేల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లాంటి వారు ఆశించారని అన్నారు. అదే ఊపుతో బ్రిటీష్ పాలనకు విముక్తి కల్పించి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ విరామ సమయంలో కూడా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం, ముఖ్య ఉద్దేశం.. భారతదేశ ఐక్యతను చాటి చెప్పడం, భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నదే మా ఆకాంక్ష అని అన్నారు.గుర్రాల కుమారస్వామి సన్మాన పత్రం సమర్పించి, ఇ.నరసింహారెడ్డి ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ మధ్య కాలంలో రెండు జిల్లాలకు సంబంధించి సభ్యత్వాలు స్వీకరించిన 30 మందిని పూల బొకెలతో ఆహ్వానించడం జరిగింది. గత 15 రోజులుగా నిర్వహిస్తున్న పెన్షనర్ల ఆటల పోటీలకు సంబందించిన నివేదికను రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు రత్నాకర్ అందించి, విజేతలకు బహుమతి పురస్కారాలు ఆహుతుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం వందన సమర్పణ గావించారు.

## మోషన్ కాలేజీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

- స్వాతంత్ర్య పోరాట యోధులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి
- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్ మోషన్ జూనియర్ కాలేజ్




**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ నయీమ్ నగర్ లోని రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జాతీయ జెండా ఎగుర వేశారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 200 సం. పాటు భారతదేశాన్ని పాలించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని పారద్రోలడానికి అనేక మంది స్వాతంత్ర్య సమర యోధులు పోరాటాలు చేశారు, వారి పోరటాల ఫలితంగా ఆనాడు భారత దేశానికి స్వాతంత్ర్యము రావడం జరిగింది. విద్యార్థులందరు కుడా మీ యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధన కోసం నిరంతరం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కుమార్, సాహిల్ కాత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దామన్, అవినాష్, సురేందర్ కాలేజీ సిబ్బంది మురళి, తల్లపెల్లి రమేష్ గౌడ్, రాజు, శశిదర్, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప, మమత తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్‌కు దక్కిన అరుదైన గౌరవం

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా వేణుగోపాల్ గౌడ్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Backward Classes Welfare Department – Celebrations of Sri Sardar Sarvai Papanna Birth Anniversary (Jayanthi) on 18.08.2024 as State function every year - Constitution of Jayanthi Committee – Orders – Issued.

BACKWARD CLASSES WELFARE (D) DEPARTMENT

G.O.Rt.No.118 Dated.14.08.2024
Read the following:-

1) G.O.Rt.No.2049, General Administration (Poll.B) Department, dated.29.10.2022.
2) From the Commissioner, Backward Classes Welfare Department, Telangana, Hyderabad, Lr.Rc.No.A2/555/ 2023, dated.02.07.2024.
3) Govt. Memo No.1884/D/2024-I, B.C. Welfare (D) Department, dated.16.07.2024.
4) From the Govt. Memo No.1884/D/2024-II, B.C. Welfare (D) Department, dated.16.07.2024.
5) From the P.S. to Minister for Transport & BC Welfare, Govt. of Telangana, Note No.67/PS to M(T&BCW)/2024, dated.14.08.2024.

ORDER:

In the reference 1st read above, Government have issued orders to celebrate Sri Sardar Sarvai Papanna's Birth Anniversary (Jayanthi) on 18th August and Death Anniversary (Vardhanti) on 2nd April of every year as State Function.

2. In the reference 2nd read above, the Commissioner, Backward Classes Welfare Department, Telangana, Hyderabad is requested the Government to celebrate Sri Sardar Sarvai Papanna's Birth Anniversary (Jayanthi) on 18th August, 2024.

3. In the reference 3rd read above, Government have sanctioned an amount of Rs.15.00 Lakhs (Rupees Fifteen Lakhs Only) for celebrating Sri Sardar Sarvayi Papanna Birth Anniversary (Jayanthi) falling on 18.08.2024, meeting the expenditure from Telangana Toddy Tappers Cooperative Finance Corporation.

4. In the reference 4th read above, the Hon'ble M(T&BCW) has proposed formation of the Sri Sardar Sarvai Papanna Jayanthi Committee comprising 41 individuals for this year for celebrations of Birth Anniversary (Jayanthi) of Sri Sardar Sarvai Papanna to be held on 18.08.2024 and requested to issue necessary orders in the matter.

5. Government after careful examination, hereby constitute the Committee to celebrate Birth Anniversary (Jayanthi) of Sri Sardar Sarvai Papanna on 18.08.2024 as State function with the following members :-

Sri Sardar Sarvai Papanna Jayanthi Committee

| Sl.No. | Name of the Member | Designation |
|---|---|---|
| 1. | Nuthi Srikanth Goud | Chairman |
| 2. | Palle Laxman Rao Goud | Convener |
| 3. | Balagouni Balraj Goud | Convener |
| 4. | Mothe Chakravarthi Goud | Convener |
| 5. | Punjala Haricharan Goud | Convener |
| 6. | Vattikuti Ramarao Goud | Convener |
| 7. | Kesham Nagaraju Goud | Convener |
| 8. | Koduri Sathyanarayana Goud | Convener |
| 9. | Kuna Srishailam Goud | Convener |
| 10. | Ali Venkanna Goud | Convener |
| 11. | Yelikatte Vijaykumar Goud | Convener |
| 12. | M.V.Ramana Goud | Convener |
| 13. | Ambala Narayana Goud | Convener |
| 14. | Amaraveni Narsa Goud | Convener |
| 15. | Tholikanti Premdas Goud | Convener |
| 16. | Kurella Vemulaiah Goud | Convener |
| 17. | Shambula Srikanth Goud | Convener |
| 18. | Sampunuri Mallesham Goud | Convener |
| 19. | Koduri Parusharam Goud | Convener |
| 20. | K.L.N.Prasad Goud | Convener |
| 21. | G.Anand Goud | Convener |
| 22. | Jaihind Goud | Convener |
| 23. | Chinthala Mallesham Goud | Convener |
| 24. | Gaddameedi Vijaykumar Goud | Convener |
| 25. | Bandari Srinivas Goud | Convener |
| 26. | Muddagoni Bhaskar Goud | Convener |
| 27. | Vanga Sadanandam Goud | Convener |
| 28. | Gundala Mallesham Goud | Convener |
| 29. | Molkapuri Srikanth Goud | Convener |
| 30. | Smt. Gaddameedi Anuradha | Convener |
| 31. | Smt. Veeraboina Rajitha Goud | Convener |
| 32. | Anjankumar Goud | Convener |
| 33. | Jakke Veeraswamy Goud | Convener |
| 34. | Morla Yedukondalu Goud | Convener |
| 35. | Dr.B.Vijay Bhaskar | Convener |
| 36. | Pudhari Venkatrajam Goud | Convener |
| 37. | T.Premdas Goud | Convener |
| 38. | Kotha Raghu Goud | Convener |
| 39. | Thatikonda Vikram Goud | Convener |
| 40. | Vadlakonda Venugopal Goud | Convener |
| 41. | Nagula Kanakaiah Goud | Convener |

//P.T.O//

::2::

6. The celebration shall not be used for any Political campaign and no address shall be made by any Political functionary and individuals on political lines.

7. The Commissioner, Backward Classes Welfare, Telangana, Hyderabad/the Managing Director, Telangana Toddy Tappers Cooperative Finance Corporation Ltd.,

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గౌడ జాతి ముద్దుబిడ్డ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న బహుజన నాయకుడు, విద్యావేత్త అయిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను హైద్రాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా హన్మకొండ జిల్లాలోని ముచ్చర్ల గ్రామము, గౌడ సామాజిక వర్గానికి చెందిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ, బీసీ కులస్తులందరూ ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. 350 సం. క్రితమే నిజాం నిరంకుశ పాలనను ఏదిరించి, బహుజనులందరిని ఏకం చేసి నిజాం ప్రభుత్వపైన దండయాత్ర చేసి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప పోరాటయోధుడు ఐన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయం అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గౌడ, బీసీ సమాజానికి నేను చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీ కన్వీనర్ గా నన్ను నియమించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచానికి తలమానికంగా నిలిచింది

**- జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ 77సంవత్సరాల్లో భారతదేశం అద్భుతమైన ప్రగతిని సాధించిందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచానికి తలమానికంగా నిలిచిందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. గురువారం 78వ స్వాత్రంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండే రోజు.. బానిస సంకెళ్లను తెంచుకున్న రోజు.. మనందరికీ స్వేచ్ఛా వాయువులు పంచిన రోజన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న పరాయి పాలన నుండి భారతదేశం విముక్తి పొందిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డా.బీ ఆర్ అంబెడ్కర్ కల్పించిన హక్కులు అన్ని ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అన్ని వర్గాలకు అందాల్సిన అవసరం ఉందన్నారు. 78 సంవత్సరాల తర్వాత కూడా ఆర్థిక, సామాజిక, రాజకీయ, అసమానతల వల్ల దేశంలో సమానత్వం సాధించలేక పోతున్నామని అన్నారు. దేశంలో ఇంకా పేదరికం ఉందని, కేంద్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగం పైన చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా అందరికీ నాణ్యమైన విద్య ఆందించే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఫ్రీ ఎడ్యుకేషన్ ఫ్రీ హెల్త్ పర్ ఆల్ అనే నినాదాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడావో అంటూ పెద్ద పెద్ద నినాదాలు చేస్తుందని, కానీ దేశంలో భేటీకి రక్షణ లేదని, చదవడానికి సరైన స్కూల్స్ లేవని అన్నారు. ఆ నినాదంలో ఏమాత్రం నిజాయితీ లేదని కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాఫలాలు, జనాభా ప్రతిపాదన సమపాల్లలో అందరికీ చెందాలని చెప్పి షెడ్యూల్ కులాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఇది మనందరం స్వాగతించాల్సిన విషయం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు నిజమైన పేదవాడికి , అట్టడుగునా ఉన్నవారికి చెందినప్పుడే నేను సంతృప్తి చెందుతానని అప్పుడే అన్నారని, అందుకు అనుగుణంగా తీర్పు వెలువడిందని తెలియజేశారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండి, రైతులను అప్పుల ఊబి నుండి పైకి తీసుకురావాలని వ్యవసాయన్ని పండుగ చేసిందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే 31 వేల 500 కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రెండు విడుతలుగా రుణమాఫీ జరిగిందని ,నేడు మూడో విడుత రైతు రుణమాఫీ జరగబోతోందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అర్హులైన రైతులకు ఏదైనా కారణం వల్ల రుణమాఫీ జరగకపోతే ఆందోళన చెందవద్దని వారందరికీ రుణమాఫీ వర్తింపజేసే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి ఘనపూర్ నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ వంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. అవినీతి అక్రమాలకు దూరంగా ఉండి అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందే విధంగా కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జక్కుల



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట పట్టణం, 62వ డివిజన్ లో పలు కాలనీ పెద్దలు, పలు యూత్ సభ్యుల మహిళ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన స్వతంత్ర దినోత్సవం వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కి ఘనంగా సన్మానం చేసిన కాలనీ పెద్దలు, కాలనీవాసులు, స్థానికులు... అనంతరం ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ.. ముందుగా కాజీపేట పట్టణ ప్రజలకు 62వ డివిజన్ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వేచ్ఛ, సమానత్వం, రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతోన్న ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్యం, స్వతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయం సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మేధసంపతిలో భారతదేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బాదులవ్వాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.. వారితోపాటు ఈ కార్యక్రమంలో సోమిడి గవర్నమెంట్ స్కూల్ డిపార్ట్మెంట్ సభ్యులు, భరత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, కాకతీయ యూత్ సభ్యులు, హిల్స్ కాలనీ నగర్ కాలనీ సభ్యులు, రెహ్మాత్ నగర్ ఎస్సీ, విష్ణుపురి,రెహ్మాత్ నగర్, వైయస్సార్ నగర్ కాలనీ వాసులు, (మెమ్మ్మ) సభ్యులు, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ సభ్యులు, ఆర్.పి.లు, బొందియాల్, కర్ణాకర్, శివరాం, రమేష్, యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ది గోల్డెన్ టైప్ రైటింగ్, కంప్యూటర్ సెంటర్ 50వ వార్షికోత్సవ వేడుకలు






**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ముకరంపుర లోని, యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా గల ది గోల్డెన్ టైప్ రైటింగ్, కంప్యూటర్ సెంటర్ 50వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, కంప్యూటర్ సెంటర్ యజమాని మాట్లాడుతూ 1974 వ సంవత్సములో ది గోల్డెన్ టైప్ రైటింగ్, కంప్యూటర్ సెంటర్ ను స్థాపించడం జరిగింది, గత 50 సంవత్సరాలుగా అనేక మంది కంప్యూటర్ కోచింగ్ మరియు టైప్ రైటింగ్ కోర్సులను నేర్చుకునరన్నారు, నేర్చుకున్న విద్యార్థులలో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయనిఅన్నారు, నగరంలో అనేక కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు వున్నాయి, కాని అందరికీ వేసులు బాటు ధరలలో కోచింగ్ ఇస్తున్న ఏకైక ఇన్స్టిట్యూట్ తమదేనని చెప్పారు, ది గోల్డెన్ టైప్ రైటింగ్, కంప్యూటర్ సెంటర్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు, 50 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకమైన ధరలలో కంప్యూటర్ కోచింగ్ ఇస్తున్నామని చెప్పారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండ, పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు. ఆకట్టుకున్న పోలీస్ పరేడ్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల ప్రత్యేకతను పెంచాయి. స్వాతంత్ర సమర యోధులను మంత్రి కొండా సురేఖ, ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి సన్మానించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమీకృత జిల్లా కార్యాయలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య జాతీయ పతాకావిష్కరణ గావించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలపనతో జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికి తోడ్కొనివచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యాలత, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫోటో లేకుండా జెండా ఆవిష్కరన: ఖండించిన గ్రామ యువత



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లన్నపల్లి గ్రామంలో అంబేద్కర్ ఫోటో లేకుండా జెండా ఆవిష్కరించిన గ్రామ పంచాయితీ పాలకవర్గం, దీనిని ఖండించిన గ్రామ యువత, ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నిస్తే డా. బి ఆర్ అంబేద్కర్ ఫోటో లేదు అని సమాధానం ఇచ్చిన గ్రామ పంచాయితీ పాలక వర్గం, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ ఫోటో గ్రామ పంచాయితీలో లేక పోవడం దారుణమని గ్రామ యువత మండిపడ్డారు, ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ మేల్కొని డా. బి ఆర్ అంబేద్కర్ ఫోటో గ్రామ పంచాయితీలో పెట్టాలని గ్రామ యువత మరియు స్థానికులు చెబుతున్నారు.

## ఉచిత ఉపకారణాలకు నిర్ధారణ శిబిరం

**రామడుగు, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సమగ్ర శిక్ష భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ సంయుక్తంగా ఈనెల 17న కరీంనగర్లోని ధన్గర్ వాడి పాఠశాలలోని భవిత కేంద్రంలో ఉచిత ఉపకరణాలు పొందేందుకు నిర్ధారణ శిబిరం నిర్వహించుచున్నట్లు ఎంఈఓ అంబటి వేణు కుమార్ తెలిపారు అవసరం ఉన్న పిల్లలకు వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ ట్రై సైకిల్ మొదలగు ఉపకరణాలు ఉచితంగా అందజేస్తామన్నారు.



## మదర్సా రహ్మానియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హుస్సైనిపురలోని మదర్సా రహ్మానియాలో, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, మదర్సా రహ్మానియాలోని అధ్యాపకులు విద్యార్థులు అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, మరియు స్వీట్లను తినిపించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ మహ్మద్ అబ్బాస్ సమీ, అజర్ దబీర్,మజర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్‌లోని సివిల్ కోర్టు ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- పతాకావిష్కరణ నిర్వహించిన సివిల్ కోర్టు జడ్జి
- హాజరైన విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసిన జడ్జి





**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** 1947 ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సివిల్ కోర్టు ఆవరణలో జడ్జ్ సరిత పతాకావిష్కరణ చేశారు. పోలీసులు గౌరవం సమర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తొర్రూర్ పట్టణ సిఐ,ఎస్ఐలు, ప్రముఖులు హాజరయ్యారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కమలాపూర్, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని శనగరం గ్రామంలో గల విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో గురువారం ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ ఐలా భాస్కర్, డైరెక్టర్ సుమలత, ఉపాధ్యాయులు మడికొండ కమలాకర్, కిరణ్, స్వప్న, కళ్యాణి ,సురేఖ ,రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఖమ్మం, ఆగస్టు 15 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ మరియు అనుసంధాన సంస్థ TEOF వారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.భాగంగా సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురాటంలో ఎంతో శ్రమించి పోరాడి తమ జీవితాలను త్యాగం చేసినటువంటి మహనీయులకు నివాళులు అర్పించారు, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో జరగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గుడిమళ్ల రాజు , ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జులు ,ఖమ్మం డిస్ట్రిక్ట్ ఇంచార్జులు, మరియు సిబ్బంది ,రెడ్ రోజ్ కంప్యూటర్స్ అధినేత అజీజ్ బేగ్ ,తదితరులు పాల్గొన్నారు



## మతతత్వ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది

- ఇండియా కూటమి చేతిలో మతతత్వ శక్తులకు తృటిలో తప్పిన పరాజయం: కవ్వంపల్లి..



**కరీంనగర్, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు హాజరుకాగా, కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేయడం జరిగింది.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని మతతత్వ శక్తుల చేతిలోకి వెళ్లడం జరిగింది. ఆ శక్తులను వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది. ప్రతి రాష్ట్రంలో ఏదో విధంగా మారణ హెూమాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు, ఈ మతతత్వ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి, వీరి కుట్రలు కుతంత్రాలను ప్రజలు గమనించాలి, మొన్నటి ఎన్నికల్లో ఇండియా కూటమి మతతత్వ శక్తులకు పార్టీలను ఓడించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ కొన్ని కారణాలవల్ల తృటిలో వారికి పరాజయం తప్పిందని, వారికి త్వరలోనే దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలియజేస్తూ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెలిచాలా రాజేంద్ర రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, ముస్తాక్ , మడుపు మోహన్ ,గడ్డం విలాస్ రెడ్డి, సిరాజు హుస్సేన్, ములకల ప్రవీణ్, లింగంపల్లి బాబు, అహమ్మద్ అలీ, బొబ్బిలి విక్టర్, నిహాల్, బాకారపు శివయ్య, నాగుల సతీష్, చాంద్ ,పర్వత మల్లేశం, వెన్నం రజిత రెడ్డి ,పొలాస వాసు ,మాలోతు మహాలక్ష్మి,, మేకల నరసయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, హస్తపురం తిరుమల, స్వప్న శ్రీ, కుంభాల రాజ్ కుమార్ , ఆసిఫ్ ,రూపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సిరికొండ శివప్రసాద్, ఇమ్రాన్, రాచర్ల పద్మ ,శిల్ప ,శ్రీనివాసరావు, గాలి అనిల్ ,హసీనా, కొండ హరీష్ పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి పాటుపడాలి: ట్రైనీ ఐఏఎస్ నందాల సాయి కిరణ్



**రామడుగు, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్లో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సాయికిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మనకు ఏమిచ్చిందని కాదు మనం దేశానికి ఏమిచ్చామన్నది ముఖ్యమన్నారు. ప్రతి మనిషిలో ఫెయిల్యూర్స్ అనేవి ఉంటాయని వాటిని అధిగమిస్తూ సక్సెస్ను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో టీచర్స్ చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని జీవితంలో పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం తాజా మాజీ సర్పంచులు వీర్ల సరోజన, వీర్ల నర్సింగరావు, వీర్ల రవీందర్రావు, కాడే శంకర్, పెద్దగారి ఎల్లయ్య, జడ్పీ కో ఆప్టేడ్ మాజీ మెంబర్ ఎండి శుక్రుద్దీన్, మాజీ ఎంపీటీసీ బండపల్లి యాదగిరి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ సుదర్శన్ సామాజిక కార్యకర్తలు కల్లేపల్లి పరుశురాం వంగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సమితి గ్రామపంచాయతీ కార్మికులకు ఘన సన్మానం




**రామడుగు,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోశ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికసిబ్బందికి ఘనంగా సన్మానించారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని గ్రామ ముఖ్య నాయకుల నేతృత్వంలో జిపి సిబ్బందికి సబ్బులు, సర్ఫులు, నూనె, సానిటైజేషన్ తో పాటు పండ్ల పంపిణీ చేశారు. ప్రతి రోజు ఎండ వాన, చలిని సైతం లెక్కచేయకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్లు ఊడుస్తూ, డ్రైనేజీలు తీస్తూ, కుక్కలు ఎక్కడ చనిపోయిన వెంటనే సకాలంలో స్పందిస్తూ గ్రామాన్ని ఎంతో పరిశుభ్రంగా ఉంచుతున్న సిబ్బందికి గ్రామంలోని ప్రజలు అందరూ గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందిని చిన్న చూపు చూడకుండా ఎల్లవేళలా వారిని మనం గౌరవించుకోవాలని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గ్రామ ముఖ్య నాయకులు వారిని గౌరవించుకోవాలని కార్మిక సిబ్బందిని కొనియాడారు.ఈ కార్యక్రమంలోశ్రీలక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ దాసరి రవి శాస్త్రి, వైస్ ప్రెసిడెంట్ మేక సాయికుమార్, జాయింట్ సెక్రెటరీ వడ్లూరు సిద్దు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దాసరి సంపత్, తడగొండ మల్లేశం, సేవా సంస్థ సభ్యులు దాసరి మోహిత్, ఆరెల్లి రాజశేఖర్, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, తాజామాజీ సర్పంచ్ కర్ర సత్యం ప్రసన్న వెంకట్ రామ్ రెడ్డి , మాజీ ఎంపీటీసీలు, ఎడవెల్లి నరేందర్ రెడ్డిఎడవెల్లికర్ణశ్రీపాపిరెడ్డి అంబేద్కర్ యువజనసంఘంసభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని పరేడ్ గ్రౌండులో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వేడుకల్లో ముఖ్య అతిథిగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు, ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు, మరియు మెప్మా మహిళ మండలి సభ్యులు మరియు ట్రాంజెండర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పతకం మీద పాటలతో మరియు ఆర్టీసీ బస్సు మీద మహాలక్ష్మి పతకం ఫ్లెక్సీతో ఆకట్టుకున్నారు, స్కూల్ విద్యార్థులు వారి ప్రతిభలతో అలరించారు, ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ అభిషేక్ తదితరులు ఉన్నారు,

## నాడు బ్రిటీష్ ప్రభుత్వం చేతిలో... నేడు బిజెపి..సంఘ్ పరివార్ చేతిలో భారత్ బందీగా మారింది

- దేశంలో దళితులు.. ముస్లింలపై బిజెపి.. సంఘ్ పరివార్ సాంస్కృతిక దాడి చేస్తోంది
- దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను బిజెపి కాలరాస్తోంది
- ధరించే దుస్తులపై, తినే ఆహారంపై, సాంస్కృతిక అంశాలపై దేశంలో ఆంక్షలు సిగ్గుచేటు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్




**కరీంనగర్, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** నాడు బ్రిటిష్ ప్రభుత్వ చేతిలో, నేడు సంఘ్ పరివార్, బిజెపి ప్రభుత్వంలో భారతదేశం బందీగా మారిందని, దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దేశంలో పేదల బ్రతుకులు మారలేదని దేశంలో నెలకొన్న బీదరికం, దారిద్ర్యం తొలగలేదని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. గురువారం నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలామ్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ జాతీయ పతాకాన్ని దారుస్సలాంలో ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచారు. దేశ ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలో ముందంజలో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది ముస్లింలు తమ ప్రాణాలను ఎదురొడ్డి పోరాడి అమరులయ్యారని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకోకుండా బీజేపీ ప్రభుత్వం.. సంఘ్ పరివార్ తన సొంత ఎజెండాగా మార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించినటువంటి స్వాతంత్రాన్ని, దేశ ప్రజలకు రాజ్యాంగ హక్కులు కల్పించినటువంటి గణతంత్ర్యాన్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. నేటికి దళితులు, ముస్లింలు దేశంలో స్వేచ్ఛ వాయువులు పీల్చుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. ధరించే దుస్తులపై, తినే ఆహార పదార్థాలపై దళితులకు దేవాలయాల ప్రవేశం పై అణగారిన వర్గాలపై అణిచివేత వంటి ఎన్నో ఆంక్షలు సవాళ్లు దేశంలో పౌరులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి బిజెపి ఈదేశాన్ని హిందుత్వ కేంద్రంగా మార్చాలని చూస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో దళిత, ముస్లింలపై సాంస్కృతిక దాడి జరుగుతోందని, బిజెపి, సంఘ్ పరివార్ కుట్రలను, ముక్తకంఠంతో ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం తబ్లీగ్ జమాత్ పెద్దలతో ఎంఐఎం కార్యాలయంలో సమావేశమయ్యారు.మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఖమరొద్దీన్, కోశాధికారి ఇబ్రహీం, కార్పొరేటర్లు ఫిరోజ్ అఖిల్, శర్ఫుద్దీన్, నాయకులు అలిబాబా, అజర్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, ఫసియుద్దీన్ ఖాలీద్, షాకిర్ నహ్వి, తబ్లీగ్ జమాత్ పెద్దలు రహీం మాము, ఆబిద్ హుస్సేన్, బషీర్, ఉస్మాన్, మాబుద్, మూర్తుజా, అంజత్, ఎంఐఎం డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ జాతీయ జెండాను ఎగురవేశారు. మొదట జాతీయ నేతలైన జాతిపిత మహాత్మా గాంధీ,మరియు బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలను పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం భారతమాతకు జై అంటూ పలువురు న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి వి రాజకుమార్, అదనపు జిల్లా న్యాయమూర్తులు, సబ్ జడ్జి, మేజిస్ట్రేట్స్ , ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, ప్రభుత్వ న్యాయ వాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, సీనియర్, జూనియర్ న్యాయ వాదులు, మహిళ న్యాయవాదులు, న్యాయ వాద గుమస్తా లు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

## కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం..

**జమ్మికుంట, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు 36వ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు జమ్మికుంట లోని స్పందన రక్త నిధి కేంద్రంలో రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన12 మంది రక్త దాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఇట్టి రక్తదాన శిబిరాన్ని వొడితల ప్రణవ్ బాబు సందర్శించి రక్తదాతలను అభినందించడం తోపాటు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతతో రక్తదానం చేయాలని తద్వారా మన ఆరోగ్యంతో పాటు ఇతరులను కూడా ప్రాణపాయం నుండి మనం కాపాడగలిగిన వాళ్లమవుతామని రక్తదానం పట్ల యువత సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన కరీంనగర్ డిసిసి మైనారిటీ విభాగం కార్యదర్శి షేక్ సాబిర్ అలీ మాట్లాడుతూ ఇప్పటివరకు పలుమార్లు రక్తదానం చేసినను ఈరోజు ప్రణవ్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ఆరోగ్యపరంగా, కుటుంబ పరంగా సుఖ సంతోషాలతో పాటు సామాజ పరంగా అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షించటం జరిగింది.ఈ కార్యక్రమంలో షేక్ సాబీర్ అలీ, యండి సలీం, యండి అఫ్జల్, ఎండి జాకీర్ , షేక్ సాజిద్ అలీ, ఎండి గయాస్, కొలుగూరి రాజ్ కుమార్, పోతుల సందీప్, కుండె చిరంజీవి, పుట్ట బత్తిని శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, భాస్కర్, అనిల్ తోపాటు స్పందన రక్త నిధి కేంద్రం ఇంచార్జ్ చింతల రాజిరెడ్డి మరియు టెక్నీషియన్స్ గెల్లు రాజు రోహిత్ రెడ్డిలు పాల్గొన్నారు.



# ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**



**ఖమ్మం, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ... మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. నాటి నుండి ప్రజలందరూ సంపూర్ణమైన స్వేచ్ఛను కలిగి జీవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన వారి త్యాగాలను, చరిత్రలను భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా సమసమాజ స్థాపనకు జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, గోవింద్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వి. సంతోష్, శ్రీధర్, సతీష్, వి. వెంకటకృష్ణ, పానకాలరావు, రమేష్, రామకృష్ణ, పులి శ్రీను, రోజా, భారతి, శ్రీదేవి, మందుల వెంకటేశ్వర్లు, అంతోటి శ్రీనివాస్, యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, వెంకటేశ్వర్లు, నగేష్, లింగయ్య, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయ మార్గంలోనే స్వరాష్ట్ర సాధన..

**● మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**




**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమాన్ని కేసీఆర్ గాంధీజీ చూపిన అహింసా మార్గంలోనే నడపారని, తద్వారా సాధించిన తెలంగాణ 10 ఏండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయణించిందని అన్నారు. గురువారంబాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ సమరయోధులకు నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, ఉద్యమించారని అన్నారు. నాటి ఉద్యమ వీరుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వతంత్రం అని కొనియాడారు. గాంధీ, సుభాష్, భగత్‌సింగ్ వంటి మహనీయుల బాటలో పయణించాలని కోరారు, వారి ఆశయ సాధనలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశం, రాష్ట్రం ఉన్నతంగా ఎదగడంలో అందరం భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. దేశం ప్రజలందరు కుల, మత, ప్రాంత, లింగ, వర్ణ లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన ఘటనలు దేశానికి అన్ని వైపులా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరు ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కంకణబద్ధులై ఉండాలని కోరారు.

## తక్కువ రేటుకు బంగారం ఇస్తానంటూ స్థానికులకు బురిడీ

**● నకిలీ బంగారం అంట కట్టేందుకు యత్నించిన గుర్తు తెలియని వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి**





**బయ్యారం, ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా లో గుర్తు తెలియని వ్యక్తి బంగారం అతి తక్కువ రేట్లకు ఇస్తానంటూ మొదట బంగారం చూపెడుతూ వారి దగ్గర డబ్బులు కాజేస్తూ గత కొంత కాలంగా అనేక మందిని మోసగించడంతో గ్రామస్తులు గుర్తు తెలియని వ్యక్తిని వల పన్ని పట్టుకొని దేహ శుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పచెప్పినట్లు సమాచారం. స్థానికులు వివరాలు ప్రకారం మహబూబాబాద్ జిల్లాలోని రాజోలు,మహబూబాబాద్ పట్టణం,తదితర గ్రామాల్లో గత కొన్ని రోజుల క్రితం పలువురుకి తన వద్ద ఉన్న అసలైన బంగారం చూపి నకిలీ బంగారాన్ని అమాయకుల అంటగట్టి వారి నుండి డబ్బులు తీసుకొని ఉడాయించడంతో మోసపోయామని గ్రహించిన పలువురు బాదితులు గుర్తు తెలియని వ్యక్తి ని వలపన్ని బయ్యారం మండల కేంద్రంలో పట్టుకున్నట్లు తెలిపారు.నకిలీ బంగారం సంబంధించి ఆ వ్యక్తి బయ్యారం మండల పరిధిలో చెయ్యలేదని, కురవి మండల పరిధిలో కి వస్తుందని కురవి పోలీసులకు సమాచారం అందించడం తో అతనిని పట్టుకొని వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యాశాఖలో ఏఎస్ఓ విజయ్ కుమార్‌కు అవార్డు బహుకరణ



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యా శాఖలో పనిచేయుచున్న అసిస్టెంట్ స్టాటిస్టికల్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్‌కి మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డు బహూకరణ జరిగినది. సమగ్ర శిక్ష లోని అమ్మ ఆదర్శ పాఠశాల సివిల్ పనులు, యుడైస్, విద్యార్థుల ముఖ హాజరు విద్యాశాఖకు సంబం ధించిన అనేక స్టాటిస్టికల్ డాటా నుసమన్వయపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు బహుకరణ జరిగింది. ఇందుకుగాను ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సమగ్ర శిక్ష సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

### శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు రాష్ట్ర నేత ఆర్కే వెంకటేష్

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కొండ సురేఖ, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఏఎస్ఓ విజయ్ కుమార్ అవార్డు, ప్రశంస పత్రం అందుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పిఆర్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు







**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పర్వతగిరి మండల పరిధిలోని నల్లకుంట, గోరుగుట్ట, ఇస్లావత్ తండ , ధరంసోత్ తండ, చెరువు కొమ్ము తండా, దూపతండ, పెద్ద తండాల లో గిరిజన బంజారా మహిళలు అంగరంగ వైభవంగా ఆనందకరంగా ఉత్సాహంగా జరుపుకునే తీజ్ పండగ ఉత్సవాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లంబాడి సోదర, సోదరీమణులతో కలిసి పాల్గొన్నారు.ఈ తీజ్ పండుగను గిరిజన మహిళలు ఘనంగా జరుపుతారు. ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది. తీజ్‌ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జరిగే తీజ్ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. యువతులు తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. వరంగల్ జిల్లా లో తీజ్ ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. నేటి హైటెక్ యుగంలోనూ తండాల్లో గిరిజనులు తమ సంప్రదాయాలను ఇంకా కొనసాగిస్తున్నారు..అనంతరం దేవిలాల్ తండాలో విద్యుత్ అధికారులతో కలిసి తండా వాసులకు విద్యుత్ మీటర్లను పంపిణీ చేయడం జరిగింది. పెద్ద తండాలో బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది నేడు రెండు లక్షల రూపాయలు రైతు రుణ మాఫీ జరుగుతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు లంబాడి సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తి చాటిచెప్పేలా ఫోటో ఎగ్జిబిషన్

**● పలు పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం**

**● కేంద్ర సమాచార శాఖ ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కలెక్టర్ పి.ప్రావీణ్య**









**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పేలా ఉందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి.ప్రావీణ్య ఐఏఎస్ ప్రశంసించారు. తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల యొక్క అరుదైన చిత్రాల యొక్క ఈ ఎగ్జిబిషన్ నేడు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రదర్శనను తిలకించాలని కోరారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని కిషన్ పురాలోని గీతాంజలి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు రోజుల ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఐఏఎస్ నేడు ప్రారంభించారు. అనంతరం తెలుగు స్వాత్రంత్య సమర యోధుల యొక్క అరుదైన చిత్రాలను వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలోని నిర్వహించిన వాల్ పేయింటింగ్, వ్యాసరచన పోటీలతో పాటుగా గ్రూప్ డ్యాన్స్, సోలో డ్యాన్స్ సహా ఇతర పోటీల విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్ల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులైన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ ఫోటో ఎగ్జిబిషన్ గురించి వివరిస్తూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన తెలుగు మహనీయుల గురించి నేటి తరానికి వివరించేందుకు ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోరాట యోధుల పంథాలో విద్యార్థులు తమలో నూతన స్ఫూర్తిని రగిలించుకొని ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. హాజరైన వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి.ప్రావీణ్య ఐఏఎస్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో జెండా రూపకర్త పింగళి వెంకయ్య మొదలుకొని అనేకమంది స్వేచ్ఛా వాయువుల కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆ త్యాగధనుల స్ఫూర్తిని చాటిచెప్పేలా ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారని ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ ను ప్రశంసించారు. నేడు (శుక్రవారం ) సైతం కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌ను వీక్షించాలని ఆమె సూచించారు. వివిధ పోటీలలో విజేతలకు అభినందించారు.ఎయిర్‌ఫోర్స్ ఫస్ట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్‌ను కార్యక్రమ నిర్వహకులైన శ్రీధర్ సూరునేని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య చేతుల మీదుగా అభినందించారు.

# క్యాంపు కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**మానకొండూర్, ఆగస్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఎంతోమంది సమరయోధుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సుసం పన్నం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతమాతను చెరబట్టిన తెల్లదొరల పాలన నుంచి దాస్య శృంఖలాలు తెంచుకుని మన దేశం స్వేచ్ఛ ను పొందిందన్నారు. ఇది దేశ ప్రజలకు మాత్రమే కాకుండా మానవ స్వేచ్ఛను కోరుకునే వారందరికీ సంతోషకర సందర్భమని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య కోసం పోరాడిన మహనీయు ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావల్సిన అవసరం ఉందన్నారు. ఈ వేడుకల్లో పార్టీ జిల్లా,బ్లాక్, మండల నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్పెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 15 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కార్పెంటర్ అసోసియేషన్ ఖమ్మం కార్యాలయం ప్రాంగణంలో 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుక జరిగింది అందునా కార్పెంటర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మాచారి గారు పతాకావిష్కరణ గావించారు. కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం ప్రధాన కార్యదర్శి సోమా నాగరాజు కుమార్ గారు, కోశాధికారి తాటికొండ రవీంద్ర చారి గౌరవ అధ్యక్షులు తాటికొండ పుల్లయ్య గారు గౌరవసలహాదారులు అసోసియేషన్ కార్యవర్గం ఖమ్మం నగర కార్పెంటర్ మిత్రులు పాల్గొన్నారు.

## డాన్ బాస్కో ఇంటర్నేషనల్ స్కూల్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**బీర్కూర్, ఆగస్ట్ 15(పీసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్టీ డాన్ బాస్కో ఇంటర్నేషనల్ స్కూల్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ సాంస్కృతిక పోటీలు, విన్యాసాలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్న పిల్లలు వివిధ రకాల దుస్తులలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహణ






**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా సవరన్ స్ట్రీట్ లోని జెమిని హాస్పిటల్ లో 78వ స్వతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని రక్త దాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, చార్టెడ్ అకౌంటెంట్ నదీం, హాస్పిటల్ ఇన్చార్జి మొయిజుద్దీన్, డాక్టర్. షోయాబుద్దీన్( ఏంఎస్), డాక్టర్. ఇమముద్దీన్ లు పాల్గొన్నారు, సి ఎ నదిమ్, పురమల్ల శ్రీనివాస్ తదితరులు రక్తదానం చేశారు.

## ఎంజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం

**టేకుమట్ల, 15(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎం . జె.ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షునిగా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన దాసరపు ప్రశాంత్ ఎన్నికైన సందర్భంగా మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, మండల కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీనివాస్ దాసరపు ప్రశాంత్ కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో మండలంలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా వృత్తిని చేపట్టి టేకుమట్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సేవలందిస్తూనే ఇటీవల ఎం.జె.ఎఫ్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక కావడం మాకు గర్వంగా ఉందని, మీరు మాదిగ జర్నలిస్టులకు సేవలందించాలని ఆయన కోరారు.



# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు....



**టేకుమట్ల, ఆగష్టు15(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా అన్ని గ్రామ పంచాయతీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిత, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రసాద్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ మణిదీప్,అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ స్పెషల్ అధికారులు,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, గ్రామాల ప్రజలు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**రామడుగు,ఆగస్టు 15(పిసిడబ్ల్యూ న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవవేడుకలనుపురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలో మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు సంకిటి తిరుపతి రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సై మామిడాల సురేందర్ హాజరయ్యారు. జాతీయ గీతాన్ని ఆలపిం చిన చిన్నారులకు ఎస్సై చేతుల మీదుగా క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బహుమతులను పంపిణీచేశారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకిటి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి పురాణం సంపత్ ముఖ్య సలహాదారులు ఎర్రా మల్లేశం ఉపాధ్యక్షులు నమూళ్ళ రమేష్ ఎండి. రజాక్ సలహాదారులు పీచు ఇంద్రారెడ్డి జిట్టవేణి రాజు కార్య వర్గ సభ్యులు చిట్టి మల్ల రాజేష్ సంఘం సభ్యులు మాజీ వార్డు సభ్యులుగ్రామ మాజీ వార్డు సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్రం దినోత్సవ పతాకావిష్కరణ చేసిన ఆర్డీవో నరసింహారావు

### - కలెక్టర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్డీవో



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ పతాకాన్ని ఆర్డిఓ నరసిం హారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇతర ఉద్యోగస్తులు స్థానికులు హాజరయ్యారు. అక్కడికి వచ్చిన విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం ఆర్డిఓ నరసింహారావు మహబూబాబాద్ కలెక్టరేట్ ఆఫీసులో బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఆర్డీవోఅవార్డును జిల్లా కలెక్టర్ సమక్షంలో ఎమ్మెల్యే చీఫ్ విప్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.



# తొర్రూరులో జామా మసీదుపై జెండా



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 15 (పీసీడబ్ల్యు న్యూస్):** జామా మసీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ సాబీర్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు ప్రసంగిస్తూ 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను పోగొట్టుకుని రక్తాన్ని చిందించి స్వతంత్ర భారతదేశ అధ్యాయాన్ని చరిత్ర పుటల్లో నిలిపారు.కాబట్టి, ఈ రోజు ప్రతి భారతీయుడికి చాలా ముఖ్యమైన రోజు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం నాడు వీరందరినీ స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం అని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారతదేశ జెండాను ఎగురవేయడంతోపాటు దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు మరియు పండుగలు నిర్వహించబడతాయి.బ్రిటీష్ పాలనలో దాదాపు 200 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అలాగే, ఇది భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం కుల, మతాలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరికీ ఈ రోజు చాలా ప్రత్యేకమైనది. స్వాతంత్ర్య దినోత్సవం అనేది దేశప్రజలకు ఏ భాగమైనా పండుగ కంటే తక్కువ కాదు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రతి ఒక్కరూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎండి మౌలానా, బడే గౌస్ భాయ్,నదీమ్ పాషా, షేక్ సలీం,ఎండి వహీద్,ఎండి సుభాని చాంద్ పాషా, ఎండి మహమ్మద్, ఎస్కే అమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తునం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలోని 14వ వార్డులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పరకాల, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మైనారిటీ సెల్ పట్టణ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో. చందుపట్ల రాజు రెడ్డి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి మలకపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారయణ ఎన్ ఎస్ యు ఐ స్టేట్ కోఆర్డినేటర్ మార్క అభినవ్ గౌడ్ 14 వ వార్డు ఇంచార్జ్ కొక్కిరాల తిరుపతిరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎండి రంజాన్ అలీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జాల.రవీందర్. అశోక్. షఫీ. రహిమ. హాజీ. మచ్చ సుమన్. బాసాని సుమన్. బొచ్చు రాకేష్. సాయి. మార్క కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**పరకాల, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జండా కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ78వ స్వాతంత్ర దినోత్సవ దేశం బాగుండాలని దేశ ప్రజల కోసం బ్రిటిష్ పరిపాల నుండి దేశాన్ని కాపాడుకోవడం కోసం దేశం కోసం ఎంతోమంది అమరులైన అమరవీరులకు నివాళి అర్పిస్తూ ఈరోజు భారతదేశ ఈ స్వేచ్ఛ జీవితం గడుపుతుంది అంటే ఆనాటి స్వాతంత్ర పోరాట అమరవీరుల త్యాగఫలమేనని వారిని స్మరించుకుంటూ ఈరోజు కుల మత భేదాలు లేకుండా జాతీయ జెండా పండుగ చేసుకోవడం చాలా సంతోషకరం మరియు తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రజలకు అవసరమైనటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని ప్రజా పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ముందుండి ఆదుకుంటుందని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాలను అణగదొక్కి కనీస సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందకుండా కేవలం కుటుంబ పాలనలో దోచుకుని దాచుకున్నారు ఈరోజు కటకటాల పాలవుతున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వారి యొక్క కార్యకర్తలకు కాపాడుకుని పేద మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేసినటువంటి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం ఆనాడు జరిగింది వారు చేసినటువంటి అప్పుల ఊబిలో రాష్ట్రం కొట్టుమిట్టాడుతుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్ కు రైతుల కోసం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారిది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది రైతు రుణమాఫీ చేస్తానని వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రకటించడం అదేవిధంగా ఈరోజు రుణమాఫీ ని చేయడం రైతులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు రానున్న రోజుల్లో మరింత ప్రజలకు ప్రజా సంక్షేమ ఫలాలు పేద బడుగు మధ్యతరగతి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. పాల్గొన్నవారు. మాజీ ఎమ్మెల్యే మణుగూరు బిక్షపతి పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ రూరల్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వాడి కల్పనా ప్రతాపరెడ్డి సమన్వయ కమిటీ సభ్యులు కొలుగురి రశ్వరరావు ఎక్స్ ఎంపీపీ ఉంటే రామ్మూర్తి ఎండి రంజాన్ అలీ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని కౌన్సిలర్స్ పంచగిరి జయమ్మ బస్సులో లావణ్య రమేష్ వంటేరు సారయ్య నల్లెల్ల జ్యోతి అనిల్ మడికొండ సంపత్ ఎకు రాజు పబ్బ శ్రీనివాస్ చందుపట్ల రాజిరెడ్డి పురండ్ల వేణు ఒంటేరు శ్రావణ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ లక్కం వసంత శంకర్ బొమ్మగంటి చంద్రమౌళి మెరుగు శ్రీనివాస్ ఎండి బాబా ఆలీ రజినీకాంత్ రాజేష్ చంగల్ మోహన్ జెమిని చెరుపల్లి మొగిలి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ అభివృద్ధి చెందినప్పుడే నిజమైన స్వాతంత్రం



**ఖమ్మం, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందిన్నప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు శాంతి నగర్ కళాశాల లెక్చరర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మెజార్టీ ప్రజానీకానికి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఐ పుల్లూరి నాగయ్య , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్.నజీమా,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, అడ్వకేట్ ప్రమీల , ఆయా సంఘాల నాయకులు జాన్ బి , స్పందన , జంగిపల్లి రవి, శ్రీనివాస్ నాయక్, వీరన్న నాయక్, మహేష్, నాగేశ్వరరావు, రవీందర్ నాయక్ ,లక్ష్మి, నాగమణి, విక్రమ్, వెంకటనారాయణ ,ప్రకాష్ ,మురళి ,పృద్వి ,నెహ్రూ నాయక్, రమేష్ నాయక్, సతీష్ , సంజీవరావు పాల్గొన్నారు.

# మహమ్మద్ రబ్బానికి అవార్డు, ప్రశంస పత్రం



**పరకాల,ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, గురువారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపుగా పోలీస్ అధికారి మహమ్మద్ రబ్బాని (హెచ్ జి 973)కి మంత్రి కొండా సురేఖ, వరంగల్ కమిషన్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్జా, కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాంప్రదాయ పండుగ తీజ్ పండుగ సంబరాలు

- తీజ్ పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా నిలిచే పండుగా...
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**సంగెం, ఆగస్టు 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలం సపవత్, బిక్కోజు నాయక్ తండలో లో గిరిజన సంప్రదాయం పండుగ తీజ్ పండుగ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్



రెడ్డి. విజయ్ చందర్ రెడ్డి గిరిజన సంప్రదాయ పండుగను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ పండుగ ను గోధుమ విత్తనాలు నారుగా పెంచి, గిరిజన యువతులు తమ కోరిక నెరవేరాలని 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి నిమజ్జనం చేసి కుటుంబంతో సరదాగా చేసుకునే బతుకమ్మ పండగ ఇది, తీజ్ పండగ గిరిజనుల సాంస్కృతిక వైభవానికి ప్రతీక.శ్రావణ మాసంలో గిరిజనులు తమ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈ పండగ జరుపుకుంటారు. గిరిజనులం దరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్, మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు కిసరి వీరయ్య, భూక్యా వెంకన్న బీజేవైఎం సంగెం మండల అధ్యక్షులు అవనిగంటి సతీష్, శక్తి కేంద్ర ఇన్చార్జి గోనె ముకుందం, పెండ్లి రమేష్, బిక్కోజీ నాయక్ తండా బూత్ అధ్యక్షులు బానోత్ సుమన్ నాయక్, నర్సనగర్ బూత్ అధ్యక్షులు శంకర్ పల్లారుగూడ బూత్ అధ్యక్షులు బాధవత్ రాజన్ నల్లబెల్లి బూత్ అధ్యక్షులు బానోత్ రాజు, ఆకుల అనిల్, కాగితాల సాయికుమార్, సంతోష్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

